జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 9-7-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 391 పేజీలు: 4 వెల : రూ.7

## శ్రీకాకుళంలో..

# అగ్రి వర్సిటీ ఏర్పాటు చేయండి

* గరివిడిలోని వెటర్నరీ కాలేజీని గుర్తించండి
* మామిడి రైతులకు కేంద్ర ప్రభుత్వం తోడ్పాటు అవసరం
* ఏపీలో రైతులకు అండగా కూటమి ప్రభుత్వం
* వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధికి కేంద్రం సహకరించాలి
* కేంద్ర వ్యవసాయశాఖ, పాడి, మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రులను కోరిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం, జూలై 8 (వార్త):** విభజన చట్టం ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు కోరారు.



మంగళవారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కేంద్ర మంత్రి కింజ రాపు రామ్మోహన్ నాయుడుతో కలిసి మంత్రి అచ్చెన్నాయుడు భేటీ అయ్యారు. రాష్ట్రంలో రైతుల సమస్యలపై కేంద్ర మంత్రితో మంత్రి అచ్చెన్నాయుడు చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం చాలా అవసరమని, వ్యవసాయ రంగ సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని కేంద్ర మంత్రిని అచ్చెన్నాయుడు కోరారు. రాష్ట్రంలో తోతాపురి మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తౌతాపురి మామిడి ధర తగ్గడంతో రైతులకు వచ్చే నష్టాన్ని ముందుగానే గ్రహించి, ధర రూ.8కి పడిపోవడంతో ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ధరల లోటు చెల్లింపు పథకం కింద మద్దతు ధరగా రూ.12 నిర్ణయించినట్లు వివరించారు. 6.5 లక్షల మెట్రిక్ టన్నుల తౌతాపురి కొనుగోలు చేయాల్సి ఉంటుందని కేంద్ర మంత్రికి అచ్చెన్నాయుడు తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.260 కోట్లు ఖర్చు చేస్తుందని.. కేంద్ర ప్రభుత్వం తగిన తోడ్పాటును అందచేసి రైతులను అదుకోవాలని కోరారు. వెనుకబడిన జిల్లాల కోసం మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంచాలని కోరారు. బుందేల్‌ఖండ్ తరహాలో ఏపీకి కేంద్రం అదనపు సాయం చేయాలన్నారు. గుంటూరులో చిల్లీ బోర్డ్, శ్రీకాకుళంలో జీడిపప్పు బోర్డ్, చిత్తూరులో మామిడి బోర్డ్ లను ఏర్పాటు చేసి రైతులకు అండగా ఉండాలని కోరారు. మార్కెట్ మద్దతు పథకం కింద తౌతాపూరి మామిడిపండ్లను ఫ్యాక్టరీలు లేదా వ్యాపారుల ద్వారా ప్రతి కిలో రూ.12లు, ఇందులో రూ.8లను ఫ్యాక్టరీలు / వ్యాపారులు చెల్లించగా, మిగిలిన రూ.4లను రైతుల ప్రయోజనార్థం ప్రభుత్వం భరించనుందన్నారు. ఈ సంవత్స రంలో మామిడిపండు గుజ్జు ఫ్యాక్టరీల్లో నిల్వలు పెరగడం, ఉత్పత్తి అధికంగా ఉండటం వల్ల, ధరలు గణనీయంగా పడిపోవడాన్ని దృష్టిలో ఉంచుకుని, రైతులకు న్యాయమైన ధర లభించేందుకు ప్రభుత్వ మద్దతు అవసరం ఉందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టం - 2014 సెక్షన్ 46(2) ప్రకారం, రాయలసీమ, ప్రకా శం, ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రాంతాల్లోని వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించిందని తెలిపారు. 2025-26 సంవత్స రంలో సుమారు 3 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్ విస్తరణతో పాటు, తదుపరి ఐదు సంవత్సరాలలో మొత్తం 15 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్ విస్తరణను లక్ష్యంగా పెట్టుకున్నామని, 15శాతం వృద్ధి సాధించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్ పథకాలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఈ పథకం కింద, చిన్న, అతి చిన్న రైతులకు 90శ శాతం సబ్సిడీతో, అలాగే ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం సబ్సిడీతో మైక్రో ఇరిగేషన్ అమలు చేస్తోందన్నారు.



### గరివిడిలోని వెటర్నరీ కాలేజీని గుర్తించండి

విజయనగరం జిల్లా గరివిడిలో ఉన్న వెటర్నరీ సైన్స్ కాలేజీకి గుర్తింపు కల్పించేందుకు, విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు కేంద్ర పంచాయితీ రాజ్, మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ మంత్రి రాజీవ్ రంజన్‌సింగ్‌ను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు. ఉత్తరాంధ్ర ప్రజల దీర్ఘకాలిక అవసరాలను తీర్చేందుకు ఈ కళాశాలను స్థాపించారని తెలిపారు. ఇప్పటివరకు మొదటి, రెండవ సంవత్సరాల విద్యార్థులకు వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు కల్పించిందని, మిగిలిన మూడవ, నాలుగవ సంవత్సరాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు. అధ్యాపకుల కొరత కారణంగా ఈ కళాశాలను భారత వెటర్నరీ కౌన్సిల్ చట్టం, 1984లోని మొదటి షెడ్యూల్‌లో చేర్చే విషయాన్ని ప్రతిపాదించలేదని వెల్లడించారు. ప్రస్తుత విద్యార్థులను ఎస్‌వీవీయూ పరిధిలోని ఇతర గుర్తింపు పొందిన కళాశాలలకు బదిలీ చేయాలని సిఫార్సు చేశారు. ప్రస్తుతం 1వ నుండి 4వ సంవత్సరం విద్యార్థులు గరివిడిలోనే చదువు కొనసాగించేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

### శ్రీకాకుళం జిల్లాలో మత్స్యరంగ అభివృద్ధికి మరింత ప్రోత్సాహం

శ్రీకాకుళం జిల్లాలో మత్స్యరంగ అభివృద్ధికి మరింత తోడ్పాటు, ప్రోత్సాహం అందచేయాలని మంత్రి కోరారు. శ్రీకాకుళం జిల్లా తూర్పు తీరంలో 194 కిలోమీటర్ల పొడవైన సముద్రతీరాన్ని కలిగి ఉందని, రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా 'ఆక్వా హబ్' ప్రాంతంగా గుర్తింపు పొందిందని తెలిపారు. సముద్ర జీవవైవిధ్యాన్ని పెంచేందుకు, సంప్రదాయ మత్స్యకారులకు మద్దతు ఇవ్వాలనే ఉద్దేశంతో 100 కృత్రిమ రీఫ్‌లను 194 కి.మీ తీరరేఖ వెంబడి ఏర్పాటు చేయాలని కేంద్ర పంచాయితీ రాజ్, మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ మంత్రి రాజీవ్ రంజన్‌సింగ్‌ను కోరారు. శ్రీకాకుళం జిల్లాలోని 20 తీర గ్రామాలను సీఆర్‌సీఎఫ్‌వీ కింద ఎంపిక చేసి, మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం, మత్స్యకారుల ఆర్థిక స్థితిని మెరుగుపర్చాలన్నారు.

# గొంతు కోసి చంపేశాడు

* మద్యం మత్తులో గొడవ
* హత్యకేసులో నిందితుడి అరెస్టు
* వివరాలు వెల్లడించిన సీఐ ప్రసాద్



**కొత్తూరు, జూలై 8 (వార్త):** వసపలో జరిగిన హత్యకేసులో నిందితుడు మనగాన శంకరావును కొత్తూరు పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను కొత్తూరు సీఐ సీహెచ్ ప్రసాద్ మీడియాకు మంగళవారం వెల్లడించారు. హత్యకు గురైన లుకలాపు మిన్నారావు(19) శనివారం రాత్రి మద్యం తాగి టిఫిన్ షాప్‌కి వెళ్లి శంకరరావుతో గొడవ పడ్డాడు. ఈ క్రమంలో శంకరరావు సుత్తితో మిన్నారావు తలపై కొట్టడంతో పడిపోయాడు. కొనఊపిరితో ఉన్న మిన్నారావు బతికితే తనకు ముప్పు తప్పదన్న భయంతో అక్కడే ఉన్న కత్తితో అతడి గొంతుకోసి హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని రహదారికి అవతలి వైపున పడేశాడు. హత్యకు ఉపయోగించిన సుత్తి, కత్తిని స్వాధీనం చేసుకున్నామని, నిందితుడ్ని కొత్తూరు కోర్టులో మంగళవారం హాజరు పరిచినట్టు సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్ఐ ఎండీ అమీర్ ఆలీ, ఏఎస్ఐ రాజేశ్వరావు, హెచ్‌సీ కోటి ఉన్నారు.

### 10 కిలోల గంజాయితో ఇద్దరు అరెస్టు

**శ్రీకాకుళం క్రైం, జూలై 8(వార్త):** ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లా రంబ ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు 10 కిలోల గంజాయిని బెంగుళూరు తరలిస్తుండగా పట్టుకున్నామని నరసన్నపేట సీఐ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం మడపాం టోల్‌ప్లాజా వద్ద ఎస్ఐ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ తనిఖీ చేస్తుండగా.. బసంత మహాపాత్రో, సిద్దాంత స్వాన్ పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారన్నారు. వారిని అదుపులోకి తీసుకుని బ్యాగులను తనిఖీ చేయగా 10కిలోల గంజాయి లభ్యమైందన్నారు. ఈ మేరకు వీరిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్టు సీఐ తెలిపారు.

### రిటైర్డు ఉపాధ్యాయుడు ఇంట్లో చోరీ

కంచిలి మెయిన్‌రోడ్డులో ఓ రిటైర్డు ఉపాధ్యాయుడి ఇంట్లో శనివారం రాత్రి దొంగలు పడి 24 తులాల బంగారం, కిలో వెండి ఆభరణాలు దొంగిలించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల మేరకు... రిటైర్డు ఉపాధ్యాయుడు సింహాద్రి ప్రధాన్ శనివారం ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి విశాఖలోని బంధువల ఇంటి వెళ్లారు. ఆదివారం సాయంత్రం తిరిగి కంచిలి వచ్చి చూసే సరికి ఇంటి ప్రధాన తలుపులు తెరిచి ఉండడంతో లోపలికి వెళ్లి చూశారు. బీరువాలోని సుమారు 24 తులాల బంగారు, కిలో వెండి వస్తువులు చోరీ జరిగినట్టు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా సోంపేట సీఐ బి.మంగరాజుతోపాటు ఎస్ఐ పి.పారినాయిడు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పలాస నుంచి క్లూస్ టీం వచ్చి ఆధారాలు సేకరించింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## సమస్యలు తీర్చే వరకు..
# గ్రామం వీడం

* టెక్కలి ఆర్డీవోకు తేల్చిచెప్పి మూలపేట గ్రామస్తులు
* ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకున్న ఆర్డీవో



**సంతబొమ్మాళి, జూలై 8 (వార్త):** తమ సమస్యలు తీర్చేవరకు గ్రామాన్ని విడిచి వెళ్ళే ప్రసక్తే లేదని మూలపేట గ్రామస్తులు టెక్కలి ఆర్డీవో కృష్ణ మూర్తికి తేల్చిచెప్పారు. మంగళ వారం పోర్టు పునరావస గ్రామ మైన మూలపేట గ్రామస్తులతో ఆర్డీవో సమస్యలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నిర్వాసితులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. అభివృద్ధి కోసం పోర్ట్ నిర్మాణానికి భూములు ఇచ్చామని, ఇళ్ళు ఖాళీ చేయడానికి సిద్ధంగా ఉన్నా, తమ సమస్యలను అధికారులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలని కోరారు. ముందుగా భూములు ఇచ్చిన వారికి ఎకరాకు 25 లక్షల రూపాయలు చెల్లించారని, భూములు ఇవ్వనవారికి 25 లక్షలతో పాటు ఎకరాకు అదనంగా రూ. 12 లక్షల 50 వేలు చెల్లించారన్నారు. అందరికి సమన్యాయం చేయాలని కోరారు. తమ గ్రామంలో కనీసం ఉపాధి పనులు కూడా కల్పించడం లేదని వాపోయారు. పోర్టు యాజమాన్యం నిర్మించిన బ్రిడ్జిని వారే తొలగించారని, నౌపడ వెళ్లే రహదారిలో వున్న పాత బ్రిడ్జి కూలిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో పదిమందికి పైగా గర్భిణీలు ఉన్నారని వైద్యం కోసం బయటకు వెళ్లాలంటే రహదారి అధ్వానంగా ఉందని గ్రామ విడిచి వెళ్ళేంతవరకైనా రహదారి మరమత్తులు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున సమస్యలు ఆర్టీవో ముందుంచారు. సమావేశం అనంతరం ఆర్డీవో గ్రామంలో ఇంటింట తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ హేమచంద్రరావు, ఎంపిడివో జయంత్ ప్రసాద్, టెక్కలి సీఐ శ్రీనివాసరావు. నౌపడ, సంతబొమ్మాళి ఎస్ఐలు నారాయణస్వామి. సింహాచలం, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు కలిగి ఉండటం నేరం

**పలాస, జులై 8 (వార్త):** కాశీబుగ్గ డిఎస్పి ఎం వెంకట అప్పారావు ఆదేశాల మేరకు డ్రగ్స్ (మత్తు పదార్థాలు) కోసం పోలీసులు విస్తృత తనిఖీలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీబుగ్గ సీఐ సూర్యనారాయణ మాట్లాడుతూ డ్రగ్స్ కలిగి ఉండడం చట్టరీత్యా నేరమని, ఎలాంటి వారైనా, ఎంతటి వారైనా కఠి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్కూల్స్, కాలేజ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న షాప్స్ వద్ద తనిఖీలు చేశారు. కార్యక్రమంలో కాశీబుగ్గ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అందివచ్చిన కొడుకు అందని లోకాలకు..!

**-రోడ్డు ప్రమాదంలో ఉద్దానం యువకుడి మృతి**

**-దున్నవూరులో అలముకున్న విషాదఛాయలు**

**మందస, జులై 8(వార్త):** మందస మండలంలోని పెద్దదున్నూరు గ్రామం విషాద ఛాయలు అలముకున్నాయి. గ్రామానికి చెందిన జుత్తు జోగేంద్రవర్మ అలియాస్ కార్తీక్(24) సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కార్తీక్ విశాఖపట్నంలో శిక్షణ కోసం వెళ్ళాడు. ఆయన మందస రావడానికి ద్విచక్ర వాహనంపై తిరుగు పయనమయ్యాడు. వైజాగ్ దాటాక పైడి భీమవరం-భోగాపురం (కొత్తవలస) చేరుకునే సరికి ద్విచక్రవాహనం అదుపు తప్పడంతో డివైడర్ ను కొనడంతో ఢీకొన్నాడు. కార్తీక్‌కు తీవ్ర గాయాలు తగలడంతో పాటు తలకు బలమైన గాయం తగిలి సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునే లోపే మృతి చెందినట్లు నిర్ధారించారు. పూసపాటిరేగ పరిధిలో జరిగిన ఈ సంఘటన అనంతరం శవ పంచనామా అనంతరం పోస్ట్ మార్టం అక్కడనే జరిగింది. పోస్ట్ మార్టం అనంతరం సాయంత్రం స్వగ్రామానికి మృతదేహం చేరుకుంది. మృతుని తల్లి తండ్రులు జుత్తు కూర్మారావు, నిర్మలకు ఏకైక కుమారుడు జోగేంద్ర కావడంతో వారి రోదన ఆపడం ఎవరి తరమూ కాలేదు. అందొచ్చిన సమయంలో రోడ్డు ప్రమాదం రూపంలో అనంతలోకాలకు చేరుకోవడంతో దున్నవూరులో విషాదం చోటుచేసుకుంది.



గ్రామస్తుల కన్నీటి నివాళుల మధ్య జోగేంద్ర అంత్యక్రియలు జరిగాయి.

# జిల్లాలో బెంతు ఒరియా తెగ లేదు : వాబ యోగి




**పలాస, జులై 8 (వార్త):** జిల్లాలో బెంతు ఒరియా తెగ లేదు. ఇందుకు చారిత్రక ఆధారాలున్నాయి. ఎలాంటి పోరాటంకైనా సిద్ధమే అనిఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి హెచ్చరించారు. మంగళవారం పలాస ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో విలేకరులతో మాట్లాడారు. కవిటి, కంచిలి మండలాల్లో వడ్డి కులం వారు బెంతు ఒరియా తెగగా చెప్పు కుంటూ ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు కావాలని ఇటీవల హైకోర్టును ఆశ్రయించారని, బిసాయి నరేష్, సుశాంత్ బిసాయి, వైష్ణవి బిసాయిలకు ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సు నూజివీడు చదువు వరకే సర్టిఫికెట్ చెందుతుందని హైకోర్టు తెలిపిందన్నారు. వడ్డీ కులానికి చెందినవారు బెంతు ఒరియా ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలంటూ ఆందోళన చేయడం, రాజకీయ పార్టీ నాయకు లను కలిసి వాగ్దానాలు తీసుకోవడం సరికాద న్నారు. ఇప్పటి వరకు ఇచ్చిన ఫేక్ సర్టిఫికెట్లపై తక్షణమే దర్యాప్తు జరిపి, చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే ఆదివాసులు ప్రతిఘటనను చవిచూడాల్సి వస్తుందని యోగి హెచ్చరించారు.

విలేకరుల సమావేశంలో జిల్లా జేఏసీ జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ సవర రాంబాబు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా సహాయక కార్యదర్శి వెంకటేష్, పాపారావు, సూరపు నాయుడు, భాస్కర్ రావు, వ్యవహారాలు అధ్యయనం చేసి నివేదికను కలెక్టర్ ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

# రేపు తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల భారీ సమావేశం

**-పిల్లల భవిష్యత్తు కోసం**

**అర పూట సమయం వెచ్చించండి!**

**- ప్రతి తల్లిదండ్రి తప్పనిసరిగా రావాలి**

**- ప్రతి ఉద్యోగి ఐదు ఇళ్లకైనా ఆహ్వానం**

**పలికేందుకు వెళ్లాల్సిందే**

**-కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం**

**శ్రీకాకుళం, జులై 8(వార్త):** జిల్లాలో ఈ నెల 10న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మెగా తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, ఆరోగ్య పరిస్థితులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం, భవిష్యత్తుపై దృష్టిపెట్టి చర్యలు చేపట్టడం ఈ సమావేశానికి ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై ఆశయాలను ఒక పేరాలో రాసి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. బుధవారం ఉదయం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కనీసం ఐదు ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులను ఈ సభకు ఆహ్వానం పలకాలని అధికారులకు ఆయన పిలుపునిచ్చారు.

**వర్షాకాల వ్యాధులపై అప్రమత్తంగా**

**వ్యవహరించాలి**

వర్షాకాల వ్యాధుల నివారణపై పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి బుధవారం నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పేరుతో పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. పాఠశాలలు, ప్రజా నీటి కొళాయిల వద్ద నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో, బీసీ, ఎస్సీ వసతి గృహాలలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజల ఆరోగ్యంపై ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేదని, దోమల నియంత్రణ చర్యలు గ్రామ స్థాయిలో మరింత పటిష్టం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఇంకా ఉపాధి హామీ పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, కంపోస్ట్ గుంతలు, నీటిని చేర్చే గుంతల పనులను వేగంగా పూర్తిచేయాలని సూచించారు. ఇసుక సరఫరా, మద్య నిషేధం, విద్యుత్ సరఫరా, నిత్యావసర ధరల నియంత్రణపై ప్రజల్లో అవగాహన పెంచాలని, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం జరిగితే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు బి. పద్మావతి, జయదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.





## విద్యుత్ అంతరాయం అరికట్టండి

**పలాస, జులై 8 (వార్త):** పారిశ్రామికవాడలో ఇటీవలే కరెంట్ సరఫరాలో తరుచుగా తీవ్ర అంతరాయం కలుగుతుండడముతో, జీడీ ఉత్పత్తి లో తీవ్రస్థాయి ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని లిఖితపూర్వకంగా స్థానిక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపీ ఏపీడీసీఎల్ గుల్ల యజ్ఞేశ్వరరావుకి తెలియజేస్తే మంగళవారం వినతిపత్రం అందజేశారు. విద్యుత్ అంతరాయాన్ని పరిష్కరించని యెడల మా వ్యాపార ఉత్పత్తిలు నిలుపు. చేసుకోవలసి వస్తుందని, తద్వారా మాతోపాటుగా వేలాది కార్మికులకు కూడా ఇబ్బందిలు వచ్చే అవకాశం ఉన్నదని తెలియజేశారు. ఈ. ఈ సానుకూలంగా స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవాడ అధ్యక్షులు మల్లా రామేశ్వరరావు, కార్యదర్శి తూముల శ్రీనివాసరావు, కోశాధికారి కొంచాడ వినయ ఉపాధ్యక్షులు తాళాసు శ్రీనివాసరావు, సభ్యులు జామి రామ శాసనపురి పాండురంగారావు, బోయిన వెంకటరావు, సాన రాజు తంగుడు వెంకటరమణ పాల్గొన్నారు.

## ఘనంగా అసిరితల్లి సంబరాలు



**సరుబుజ్జిలి, జులై 8 (వార్త):** శ్రీ దుర్గాభవాని, శ్రీ విరాంజనేయ ఆటో యూనియన్ లు ఆసిరితల్లి ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఇళ్ళాకల ప్రభాకర్, వై. తిరుపతి రావు, కే. రమేష్ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రదర్శనలు, నిరసనలకు అనుమతి తప్పనిసరి



**మందస, జులై 8(వార్త):** ఉద్దానం ప్రాంతంలో ప్రదర్శనలు, నిరసనలు చేయకూడదని, అధికారుల అనుమతి లేకుండా చేస్తే చర్యలు తీసుకుంటామని మందస తహసీల్దార్ మిస్క శ్రీకాంత్, ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ అన్నారు. మందస మండలంలోని కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణ ప్రతిపాదిత గ్రామాల్లో ప్రర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిర్ పోర్ట్ నిర్మాణం జరిగే భూముల పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలను కలిసి అవగాహన కల్పించారు. ముందస్తు అనుమతి లేకుండా గ్రామాల్లో ఎవరైనా బహిరంగ ప్రదర్శనలు గాని ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను చేపడితే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖల నుంచి ముందస్తుగా అనుమతులను పొందిన అనంతరం కార్యక్రమాలనైనా నిర్వహించుకోవచ్చునని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీస్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## లొహరిబందలో బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

**మందస, జులై 8(వార్త):** మందస మండలంలోని లొహరిబందలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి, బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు రమణమూర్తి, శ్రీనివాస్, మాధవ్, హరిశంకర్, ఊర్మిళ, నాగేశ్వరరావు, మోతిలాల్ లను గ్రామ పెద్దలు, ఉపాధ్యాయబృందం, విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అందాల శేషగిరి, మాజీ ఎంపిపి ప్రతినిధి దాసరి తాతారావు, సర్పంచ్ ప్రతినిధి రాపాక శేషగిరిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.అరుణశ్రీ, పాఠశాల కమిటీ చైర్మన్ బద్రి కోదండరావు, మాజీ సర్పంచ్ సొర్ర ఢిల్లీరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## హత్యాయత్నం కేసులో ముద్దాయికి 4 ఏళ్ల జైలు శిక్ష


**శ్రీకాకుళం, జులై 8(వార్త):** మందస పోలీస్ స్టేషన్లో 2018లో నమోదు కాబడిన హత్యాయత్నం, గృహహింస కేసులో నిందితునికి నాలుగు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు మూడు వేల రూపాయలు జరిమానాను అసిస్టెంట్ సెషన్ జడ్జి సోంపేట కోర్టు జడ్జి వారు శిక్ష ఖరారు చేశారని జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి మంగళవారం తెలిపారు. ఒరిస్సా రాష్ట్రం,గుణుపూర్‌కు చెందిన నిర్మలకు మందస గ్రామం చాకలి వీధి గ్రామస్తుడైన పాలక సూర్యారావుతో 23 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు కొడుకులు, కుమార్తె ఉన్నారు. సూర్యారావు తన భార్యపై అనుమానంతో ఆమెను శారీరకంగా, మానసికంగా హింసిస్తూ.. ఆమెపై హత్య యత్నం చేయగా ఆమె ఇచ్చిన రిపోర్టుపై అప్పటి మందస పోలీసు స్టేషన్ ఎస్సై వై.రవికిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ముద్దాయి పై సోంపేట అసిస్టెంట్ సెసన్స్ కోర్టులో చార్జిషీటు దాఖలు చేయగా , అడిషనల్ పీపీ దువ్వ జగన్నాథం (బాబురావు) కేసు వాదించగా, ముద్దాయిపై నేరము రుజువు కావడంతో సోంపేట అసిస్టెంట్ సెసన్స్ కోర్టు జడ్జి జె.శ్రీనివాసరావు ముద్దాయినకు నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.3,000ల జరిమానా విధించారు.



## మాజీ హోంగార్డుకు 'చేయూత'

**శ్రీకాకుళం, జులై 8(వార్త):** జిల్లా పోలీసు శాఖలో హోంగార్డుగా పని చేసి, ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన పి.జగన్నాథంనకు 'చేయూత"ను అందించేందుకు హెరీంగార్డు సిబ్బంది స్వచ్ఛందంగా విరాళం ఇచ్చిన ఒక్క రోజు డ్యూటీ అలవెన్సు రూ.4.09 లక్షల చెక్కును జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్నాథం అంకితభావం,నిబద్ధత పోలీసు శాఖలో విధులు నిర్వహించారని, ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోలీసు కార్యాలయం పరిపాలన అధికారి సి. హెచ్.గోపినాథ్, హోంగార్డు ఆర్.ఎస్.ఐ వెంకటరమణ పాల్గొన్నారు.

## నాటుసారాతో ముగ్గురి అరెస్టు



**మందస, జులై 8(వార్త):** కంచిలి మండలంలోని కుమ్మరిపేట గ్రామంలో దాడులు చేసి సాహుకారి కుమార్ నుంచి 80 నాటు సారా పాకెట్ లు(8 లీటర్లు) తో స్వాధీనపరచుకొని అరెస్ట్ చేశామని సోంపేట ఎక్సైజ్ సి.ఐ జి.వి.రమణ తెలిపారు. ఇతడికి నాటుసారా సరఫరా చేసిన బొనమలి గ్రామానికి చెందిన జ్యోతియ లక్ష్మీ మీద కూడా కేసు నమోదు చేశామన్నారు. జలంత్రకోట గ్రామ శివార్లలో దాడులు నిర్వహించి, రత్నాల బైలోడు నుంచి 200 నాటు సారా ప్యాకెట్లను(20 లీటర్లు) స్వాధీన పరచుకుని, కేసు నమోదు చేశామని, సోంపేట కోర్టులో హాజరు పరచగా 14రోజులు రిమాండ్ విధించారన్నారు. సారా అమ్మకాలపై ఏదైనా సమాచారం ఉంటే 9440902358 అనే ఫోన్ నంబర్‌కి తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ సి.ఐ.మధుకుమార్, సిబ్బంది భాను ప్రసాద్, మార్కారావు, ఉమాపతి పాల్గొన్నారు.

## రేపు గురు పౌర్ణమి వేడుకలు



**పలాస, జులై 8(వార్త):** పలాస-కాశిబుగ్గ పురపాలక సంఘ శివాజీ నగర్ లోని షిరిడి సాయిబాబా ఆలయంలో ఈనెల 10వ తేది గురువారం నాడు గురు పౌర్ణమి వేడుకలు అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త దువ్వాడ శ్రీధర్ (బాబా) ఒక ప్రకటనలో తెలియజేశారు. 10వ తేది గురువారం ఉదయం 5 గంటలకు కాకడ హారతి, 6 గంటలకు స్వామి వారి మూల విరాట్ కు దివ్య పంచామృత అభిషేకం, ఓంకార సుప్రభాత తొలి హారతి, మంగళ స్నానాలు, క్షీరాభిషేకంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. విఘ్నేశ్వర పూజ, పుష్పాభిషేకం, బాబా అష్టోత్తర శతనామావళి, చావడి ఉత్సవం, సాయి చాలీసా, విష్ణు నామ సూత్ర పారాయణం, స్వామివారి మూల విరాట్ పాద స్పర్శ దర్శనం, మధ్యాహ్నం అన్నదాన సమారాధన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ మహా అన్నదాన సమారాధన తీర్థ ప్రసాదాలను భక్తులు స్వీకరించాలని ఆలయ ధర్మకర్త దువ్వాడ శ్రీధర్ (బాబా) కోరారు. సాయంత్రం సంధ్య హారతి, పురవీధుల్లో స్వామివారి గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. రాత్రి కి స్వామివారి పల్లకి సేవ కార్యక్రమం, 9 గంటలకు సేజ్ హారతి జరుగుతుందని, కనుక భక్తులందరూ విరివిగా పాల్గొని సాయినాధుని కృపాకటాక్షాలను పొందాలని దువ్వాడ శ్రీధర్ (బాబా) తెలిపారు.

## బూత్ లెవల్ అధికారులకు శిక్షణ

**శ్రీకాకుళం, జులై 8(వార్త):** బూత్ లెవెల్ ఆఫీసర్ శిక్షణ తరగతులు నిర్వహించినట్లు శ్రీకాకుళం తహసీల్దార్ ఎస్. గణపతిరావు వెల్లడించారు. మంగళవారం శ్రీకాకుళం నియోజకవర్గంలో వున్న పోలింగ్ కేంద్రం 1 నుంచి 50 వరకు బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఎన్నికల జాబితా నిర్వహణ ( ఎలక్టోరల్ మేనేజ్మెంట్) శిక్షణ కార్యక్రమము రెవెన్యూ గెస్ట్ హౌస్ లో సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్లకు ఓటర్లు జాబితా పై, క్లెయిమ్స్ పై, బి ఎల్ ఓ అప్లికేషన్, ఈ సి ఐ వెబ్సైటు పై అవగాహనా శిక్షణ ఇవ్వడం జరిగింది. బూత్ లెవెల్ అధికారులకు ఆన్లైన్‌లో ఈసీఐ వారి ద్వారా పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ లో తహసీల్దార్ ఎస్.గణపతిరావు, గార తహసీల్దార్ చక్రవర్తి, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ జి. కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.




# విద్యా సంస్థల సమీపాన పొగాకు ఉత్పత్తులపై ప్రత్యేక డ్రైవ్

### జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి

**శ్రీకాకుళం, జులై 8(వార్త):** విద్యా సంస్థల పరిసరాల్లో నిషేధిత గంజాయి,పొగాకు ఉత్పత్తులు క్రయ విక్రయాలు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లు పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది,ఈగల్ టీం పోలీస్ సిబ్బందిరెవిన్యూ ,ఇతర శాఖల సమన్వయం తో పాఠశాలలు, కళాశాలకు వంద మీటర్ల దూరంలో ఉన్న కిరాణా షాపుల్లో సిగరెట్టు, ఖైనీ, గుట్కా గంజాయి తదితర ఉత్పత్తులు అమ్మకాలను చేయకూడదని స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ డ్రైవ్ ఐదు రోజులు పాటు కొనసాగుతుంది. కార్యక్రమంలో డిఎస్పీలు పర్యవేక్షణలో ఇన్స్పెక్టరులు, ఎస్సైలు ,ఈగల్ టీం సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం, జులై 8(వార్త):** స్కూలుకు, కాలేజీలకు 100 మీటర్ల దూరం లో సిగరెట్లు, గుట్కా, ఖైనీ పాన్ పరాగ్, గంజాయి వంటి నిషేధిత పదార్థాలు మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని సి ఐ ఎం.చిన్నం నాయుడు హెచ్చరించారు. ఆయన హాస్పిటల్ రోడ్డులో పాన్ షాప్ లు తనికీలు చేశారు. సిగరెటంట్లు అమ్ముతున్న షాప్ లకు 200 రూపాయలు చొప్పున జరిమానా విధించారు. సిగరెట్లు సీజ్ చేశారు.( ప్రభుత్వం ఆదేశాలు మేరకు సేఫ్ జోన్ కేంపస్ కార్యక్రమంలో భాగంగా విద్యాసంస్థలు కు 100 మీటర్ల దూరంలో అమ్మకాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని అన్నారు. రూరల్ ఎస్ ఐ ఈ శ్రీనివాస్ రావు ఎం తోటూరు లో ఆదిత్య కాలేజి, సత్య సాయి స్కూల్ సమీపంలో తనిఖీ లు చేశారు 3 షాప్ లకు 200 రూపాయలు జరిమానా విధించారు.






**సరుబుజ్జిలి, జులై 8 (వార్త):** పాలవలస గ్రామంలో రాష్ట్ర పి. యు. సి. చైర్మన్ కూనా రవికుమార్ పాల్గున్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. వివిధ సమస్యలను తెలుసుకొని అక్కడకక్కడే పరిష్కరించారు. తోలుత పెద్ద పాలెం గ్రామంలో చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గున్నారు. కాసేపు రైతులతో ముచ్చటించారు. స్థానిక ఎమ్. పి. డి. ఓ పావని, ఈ. సి. రమాదేవి, వారి సిబ్బంది రైతుల వివరాలు తెలియపరిచారు. మెట్ట భూమాల్లో మొక్కలను నాటుతు వేరు సెనగా, ఉలవా వంటి పంటలను పండించాలని, పిచ్చి మొక్కలను పెరగనిస్తే మొక్కల పెరుగుదల తగ్గుతుందని రవికుమార్ అన్నారు. మండలంలో 2658 మొక్కలను 40 ఎకరాల విస్తీర్ణం లో సుమారు 67 మంది రైతులకు పంపిణీ చేస్తున్నట్లు పావని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్ యాదవ్, డీసీసీబీ చైర్మన్ శివాల సూర్యనారాయణ, మండల టీడీపీ అధ్యక్షులు అంబళ్ల రాంబాబు, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు నందివాడ గోవింద రావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పెడాడ మనమ్మ, మండల జనసేన అధ్యక్షులు పైడి మురళి మోహన్, బీజేపీ నాయుకులు వెలుపుల గోవింద రావు, మీసాల రామారావు, కందుల వెంకట రావు, యండ రామారావు, కూటికుప్పల కోటి, నూక కోటి, స్థానిక నాయకులు కర్ణం రాజు, రాంబాబు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.



# ఇంటింటికీ సుపరిపాలనలో తొలి అడుగు



**పలాస, జులై 8 (వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 10వ వార్డు 3వ బూత్ పారసంబలో మంగళవారం సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటిటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గం శాసన సభ్యురాలు గౌతు శిరీష చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించటం జరిగింది. కాశీబుగ్గ క్లస్టర్ 3వ బూత్ సూపరిపాలన తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం అందరికంటే ముందుగా పూర్తి చేసిన బూత్ కన్వినర్ అయిన బేవర బీమరావుకి నాయకులు అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఏపీటీసీ చైర్మన్ వజ్జ బాబురావు, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి లోడగల కామేష్, పట్టణ అధ్యక్షులు బడ్డ నాగరాజు, ప్రధాన కార్యదర్శి సప్ప నవీన్, కాశీబుగ్గ క్లస్టర్ కన్వినర్ సవర రాంబాబు, సీనియర్ కౌన్సిలర్, వైస్ చైర్మన్ గురిటి సూర్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ మళ్ళా శ్రీను, పలాస క్లస్టర్ కన్వినర్ గాలి కృష్ణారావు, సీనియర్ నాయకులు అంబటి కృష్ణమూర్తి, యవ్వారి మోహనరావు, బద్రి గోపాల్, మురపాల నాగరాజు, యూనిట్ కన్వినర్ తారక రమేష్, 3వవార్డు అధ్యక్షులు కిక్కర బాలకృష్ణ, తెప్ప గణేష్, జనార్దన్ పారసంబ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం, జులై 8(వార్త):** కూటమి ప్రభుత్వం హయాంలో అభివృద్ధి తో పాటు సంక్షేమం అందించడం ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాలం అశోక్ అన్నారు .సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 6 వార్డు లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పత్రి తవిటయ్య, కార్యదర్శి నందిగం కోటి, ఆసి లీలా రాణి, కాళ్ల ధర్మరావు, కాళ్ల దిలీప్, కాళ్ల జయదేవ్, జన్నెల సంతోష్,సాలీనా ఢిల్లీ, కొర్రాయి ధర్మరాజు, కొండ శంకర్ రెడ్డి,తిప్పన రవణా రెడ్డి, సంతోష్ రథో,రామారావు, కృష్ణ, వెంకట్,సత్యం, నారాయణ తదితరులు పాల్గొన్నారు.మండలం లో టి బరంపురం, అరక భద్రలలోజరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు లోపింటి పద్మనాభం, పేదిని బాబ్జి,రంగాల ధర్మారావు పద్మావతి,దక్కత కామేశ్వరరావు సాడి సహదేవ్ రెడ్డి, మెరుగు సూర్యనారాయణ,మాధవరావు, ప్రకాష్,బాలరాజు, బాబూరావు,లోహిదాస్ గణపతి తదితరులు పాల్గొన్నారు.



**మందస, జులై 8(వార్త):** ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా మందస మండలంలోని కొండలోగాం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి పాలన, పలాస నియోజకవర్గంలో గౌతు శిరీష పాలనలో గ్రామాలు ప్రగతి పథంలో ముందుకు అడుగులు వేస్తున్నాయని, గిరిజన ప్రాంతాల్లో పక్కారోడ్లు ఈ సంవత్సరం కాలంలో చాలా వేశామని వక్తలు అన్నారు. పట్టులోగాం గ్రామానికి, కొండలోగాం నుండి దేవుపురం వరకు బిటి రోడ్డు వేశామని, బొగాబంధ పరిధిలో ఆశ్రమపాఠశాల, బొంధికారి బ్రిడ్జి, ప్రతీ గ్రామంలో సిసి రోడ్లు స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష మంజూరు చేయించారని తెలిపారు. ప్రతీ ఇంట్లో పాలనపై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేశారని, అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ పాలనతో సంతోషంగా ఉన్నట్టు కొనియాడారు. ఆయా గ్రామాల్లో నాయకులు ఇంటింటికీ వెళ్లి రాష్ట్రంలో గత ఏడాదిగా చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల గురించి స్థానిక ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలను అందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాలిన మాధవరావు, తమిరి భాస్కరరావు, ముంజేటి చంద్రశేఖర్, మంగళ పాత్రో, సవర లఖియా, సవర ప్రశాంత్, సవర పాల్గుణ రావు, సవర భాస్కరరావు, సవర తిరుపతి, బూత్, కేఎస్ఎస్ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం ఉద్దానంలోని లొహరిబందలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి, క్లస్టర్ ఇంచార్జి దాసరి తాతారావు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఏడాది పాలనలో సంక్షేమం అభివృద్ధిని వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ చౌదరి మురళీకృష్ణ, యూనిట్ ఇంచార్జి కుప్పిలి వెంకటరావు, మండల టీడీపీ కార్యదర్శి సాలిన మాధవరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బద్రి కోదండరావు, బూత్ కన్వీనర్ అందాల మోహనరావు, పిన్నింటి జోగారావు, జోగ జానకి రావు, అందాల వాసు, అందాల రామారావు, సాలిన బైరాగి, పిన్నింటి వీరాస్వామి, సాలిన గోవిందరావు, ఊళ్ళ శంకర్, ధర్మాన మాధవరావు, దాసరి వైకుంఠరావు, సార లక్ష్మణ్, ముడిమించి ఢిల్లీరావు, కొల్లి మాలయ్య, ముడిమించి రామస్వామి, పిన్నింటి శంకర్ పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## అంధులకు స్మార్ట్ మొబిలిటీ డివైస్‌ల పంపిణీ

**ఇచ్ఛాపురం, జులై 8(వార్త):** దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖరరెడ్డి జన్మదినం సందర్భంగా దృష్టిలోపం గల వారికి స్మార్ట్ మోబిలిటీ సెన్సర్ డివైస్ లు సీడప్ మాజీ చైర్మన్ సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి అందించారు.డెప్పిలి గొనపుట్టుగలో నౌపడ భాస్కర్ రావు, కాపాసుకుద్ది లో కార్తీక్, లక్కవరం లో ధర్మరాజు కువీటిని పంపిణీ చేశారు.



# అంపోలు జిల్లా జైలును సందర్శించిన కోర్టు అధికారులు

**శ్రీకాకుళం, జులై 8(వార్త):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా జునైద్ అహ్మద్ మౌలానా, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి సూచనల మేరకు కె. హరిబాబు కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ స్థానిక అంపోలు గల జిల్లా కారాగారాన్ని సందర్శించారు.

కారగారంలో గల ముద్దాయిలకు సంబంధించి ఆరోగ్య, ఆహార, పరిశుభ్రత, తదితర విషయాలను అడిగి తెలుసుకుని వారికి ఉన్న హక్కులలో న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని అభ్యర్థులకు న్యాయవాదిని కల్పించడంలో ఈ సంస్థ ముందుండి పని చేస్తుందని తెలుపుతూ ఎవరైతే న్యాయవాదిని నియమించుకోలేని వారి దగ్గర పత్రాలను స్వీకరించి వారికి న్యాయవాదిని నియమిస్తూ వారి యొక్క కేసు వివరాలను త్వరితగతిన పూర్తి చేసే క్రమంలో అభ్యర్థులను




స్వీకరించారు. జిల్లా కారగారంలో గల వైద్య అధికారులకు ముద్దాయిలు పట్ల ఎటువంటి విభేదాలను చూపకుండా వైద్యాన్ని అందించాలని సూచనలు ఇచ్చారు. అలాగే ఆహార సంబంధిత అధికారులతో ముద్దాయిలకు అందిస్తున్న ఆహార సామాగ్రిలను పరిశీలించి నాణ్యత గల ఆహార దినుసులను అందజేయాలని తప్పుడు త్రోవలో నడుచుటకు చొరవ తీసుకోకూడదని తెలిపారు. ముద్దాయిలతో సత్ప్రవర్తనతో మెలిగి వారి యొక్క శిక్ష ను త్వరితగతిన పూర్తి చేసుకొని సమాజంలో కూడా మంచి గుర్తింపు వచ్చేటట్టుగా మెలగాలని ముద్దాయిలతో ముచ్చటించారు.

కార్యక్రమంలో జి మధుబాబు ఇన్చార్జి సూపరింటెంట్, జిల్లా కారాగారము, జైలరు దివాకర్ నాయుడు, కె ఆఫీసు చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్, పి అంజనీ కుమార్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్, జైలు సిబ్బంది అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కొఠారి, బూర్జపాడుల్లో పొలం పిలుస్తోంది

**ఇచ్ఛాపురం, జులై 8(వార్త):** పొలం పిలుస్తుందిలో భాగంగా కొఠారి, బుర్జపాడు గ్రామాలలో వ్యవసాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి పీ.పి.వి.వి. అజయ్ కుమార్ , వీఏఏ సునిత , అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ భవాని శంకర్ , మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. రైతులకు తప్పనిసరిగా గాలిబాటలు తీసుకోవాల్సిన అవసరం, పంటల ప్రస్తుత పరిస్థితులను బట్టి తీసుకోవాల్సిన తగిన జాగ్రత్తలు, వ్యవసాయ సలహాలు ఇచ్చారు. నారుమడి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, విత్తన శుద్ధి, నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక ఎరువుల వినియోగ ప్రయోజనాలను వివరించారు. గ్రామంలో సుమారు 600 మంది రైతులు ఉన్నప్పటికీ , కేవలం 140 మంది రైతుల పేర్లు మాత్రమే "అన్నదాత సుఖీభవ" పథకానికి నమోదు అయినట్టు గుర్తించారు ప్రధానంగా అడంగల్లో పేర్లు లేకపోవడం వల్ల రైతులు పథకం ప్రయోజనాల నుంచి దూరమవుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని అర్హులైన రైతులందరికి పథకం ప్రయోజనాలు అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమానికి వచ్చిన రైతులు పలు సమస్యలు అధికారులుదృష్టి కి తీసుకు వచ్చారు.

## వైయస్సార్ అందరివాడు : సీదిరి

**పలాస, జులై 8 (వార్త):** ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన వ్యక్తిగా రాజశేఖరరెడ్డి నిలిచారని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కొనియాడారు. దివంగత మహానేత వైఎస్ఆర్ 76వ జయంతి కార్యక్రమాన్ని కాశీ బుగ్గ బస్టాండ్ సమీపంలో ఉన్న వైఎస్ఆర్ సర్కిల్ వద్ద పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం నిర్వహించారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్ఆర్ కిడ్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద మహానేత విగ్రహానికి పూలమాలలు వేసారు. కాశీబుగ్గ సీతారామాలయం వద్ద వైఎస్ఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి నిరుపేదలకు, అనాథలకు దుప్పట్లు పంపిణీతోపాటు పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మూలిపాడులో అమ్మవార్లకు నీరాజనాలు



**మందస, జులై 8(వార్త):** మందస మండలంలోని మూలిపాడు గ్రామంలో గల ముగ్గురమ్మతల్లులు భక్తుల నీరాజనాలు అందుకున్నాయి. కొండ మహంకాళి అమ్మవారు, నూకాలమ్మతల్లి, కాళమ్మతల్లి అమ్మవార్లకు సర్పంచ్ గుసిరి వెంకటరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖరీఫ్ సీజన్ కు ముందు రైతులు ఆవేటి మంగళవారం చేస్తుండడం గ్రామంలో ఆనవాయితీ వస్తోంది. దీనిలో భాగంగా గ్రామస్తులు, భక్తులు భారీ ఎత్తున ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తుంటారు. మేళ, తాళాలు మధ్య మహిళలు ముర్రాటలతో అమ్మవార్లకు ఊరేగింపు చేశారు. యువకుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా తయారు చేసిన గజముద్దలను బుట్టల్లో పెట్టి, అమ్మవార్ల గుడులకు వెళ్లి, పసుపునీళ్ల చల్లదనం చేశారు. కొండ మహంకాళి అమ్మవారు, నూకాలమ్మతల్లి, కాళమ్మతల్లి పూజల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం చోటు చేసుకుంది. భక్తులు మొక్కులను తీర్చుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరావుతో పాటు గ్రామపెద్దలు బొందల వెంకటరావు, పిట్ట భీమారావు, తెలుకుల చక్రపాణి, ఎలుమల రాజారావు, గుసిరి నాగేశ్వరరావు, పుప్పాల గంగాధరరావు, బైలాడుచైనీ, తెలుకుల నాగేశ్వరరావు, దట్టి దుదిష్టి, నీలయ్య, చెల్లూరి పితాంబరం, సీహెచ్ లోకేష్, పుప్పాల కామేశ్వరరావు, తెలుకుల మురళి, పుప్పాల రాఘవ రావు, వజ్జల పాపారావు, ఇళ్ల బోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్సార్ జయంతి



**పలాస, జులై 8 (వార్త):** ప్రజల గుండెల్లో నిలిచిపోయే వ్యక్తిని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. పలాస అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు, డా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి, జగనన్న అభిమానులు మంగళవారం డా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా కాశీబుగ్గ బస్ స్టాండ్ ఎదురుగా వైస్సార్ స్క్వేర్ లోగల వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. కాశీబుగ్గ పలాస మున్సిపాలిటీ లో గల ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. జై జగనన్న, జై జై జగనన్న, జోహార్ వైస్సార్. జోహార్ వైస్సార్ నినాదాలతో హోరెత్తించారు. మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్(బాబా), వైసిపి నాయకులు జుత్తు నీలకంఠ. గొర్ల వేణుగోపాల్, మరాడ భాస్కరరావు, డబ్బే, హేమాచలం తదితరులు పాల్గొన్నారు.

**సరుబుజ్జిలి, జులై 8 (వార్త):** మహానేత స్వర్గీయ వైయస్ఆర్ 76వ జయంతి సందర్భంగా సరుబుజ్జిలి మండల సంబంధించి కూడలి వద్ద సరుబుజ్జిలి మండల వైయస్ఆర్ సీపీ విగ్రహ నందు గల వైయస్ రాజశేఖర రెడ్డి గారి విగ్రహానికి చింతాడ రవికుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సరబుజ్జిలి మండల అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, జెడ్పీటీసీ నాగేశ్వరావు, మీసాల ప్రసాద్, ప్రకాష్ గోవిందారావు, అప్పలనాయుడు బద్రి రామారావు, వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**ఇచ్ఛాపురం, జులై 8(వార్త):** దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలు నిర్వహించారు. బస్టాండ్ లో గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, పిరియా సాయి రాజ్, చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్ చైర్ పర్సన్ లు లాభాల స్వర్ణ మణి ఉలాల భారతీ దివ్య, ఎంపీపీ బోర పుష్ప జడ్పీటీసీ ఉప్పడా నారాయణమ్మ,సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి, పైల దేవదాస్ రెడ్డి, ఇప్పిలి కృష్ణా రావు,లోపింటి దీనభందు, కాళ్ల దేవరాజ్, ధర్మ తేజ,కడియాల ప్రకాష్, నర్తు ప్రేమ్ కుమార్, బార్ల నాగ్ రెడ్డి,కాళ్ల నారాయణ పూడి నేతాజీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాబు షూరిటీ మోసం గ్యారెంటీ క్యూ అర్ కోడ్ పోస్టర్లు ఆవిష్కరించారు.

అలాగే మండలం, ఈదుపురం బెహరా వీధి,లో డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా హంగేరి బెహరా, క్రికెట్ కిట్టు యువకులకు అందించారు.

ఈ కార్యక్రమము లో జడ్పిటిసి ఉప్పడా నారాయణమ్మ వైస్ ఎంపిపి దువ్వ వివేకానంద రెడ్డి, మరియు గ్రామ వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు మత్స్యకారి అధ్యక్షుడు రామచంద్ర, రఘు, దోంబూరు, యువకులు పాల్గొన్నారు.



## ఎయిర్‌పోర్ట్‌తో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు

**మందస, జులై 8(వార్త):** కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణంతో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని పలాస ఆర్డీఓ జి.వెంకటేష్, కాశీబుగ్గ డీఎస్పీ వి.వెంకటప్పారావు అన్నారు. మందస మండలంలోని ఉద్దాన ప్రాంతమైన బిడిమిలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం కార్గో ఎయిర్ పోర్ట్ ఈ ప్రాంతంలో ఏర్పాటు చేస్తే విద్యావంతులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలుంటాయన్నారు. పలాస నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. రైతులు, ప్రజలకు కార్గో ఎయిర్ పోర్ట్ తో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఎయిర్ పోర్ట్ ఏర్పాటు జరిగితే ప్రపంచం, దేశం, రాష్ట్రంలో కూడా ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఉందని, ఉద్దానం రైతులు, ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ప్రభుత్వం అభివృద్ధి కి సంకల్పం చేస్తుంటే, ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన ప్రచారాలను నమ్మొద్దని కోరారు. కార్యక్రమంలో భాగంగా కార్గో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అనుగుణంగానుండే భూములను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో కాశీబుగ్గ డీఎస్పీ వి.వెంకటప్పారావు, కాశీబుగ్గ రూరల్ సీఐ పి.తిరుపతిరావు, మందస ఎస్ఐ కె.కృష్ణ ప్రసాద్, మందస రెవెన్యూశాఖ డీటీ కె.రామకృష్ణ, రెవెన్యూ, పోలీస్, పలాస ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, స్థానిక సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546